అక్షర దర్బార్

voice of the people

www.aksharadarbar.com

వెల ₹5

శనివారం 30, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :253 | పేజీలు :07

టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా

బుర్రా వెంకటేశం

- నియామక ఫైల్‌పై గవర్నర్ సంతకం
- డిసెంబర్ 2న పదవీ బాధ్యతలు ..
- 3తో ముగియనున్న మహేందర్ రెడ్డి పదవీకాలం..

02

యూనిఫాం ధరిస్తే

గర్వపడాలి

- సీపీ అంబర్ కిషోర్ ఝా
- ట్రైనింగ్ పూర్తిచేసుకున్న 578 కానిస్టేబుళ్లతో భేటీ..
- వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోస్టింగ్స్..

02

ప్రభుత్వం ప్రజలకు అందించలేని ఎన్నో సేవలను ఈరోజు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్నాయి. విద్య, వైద్యం వ్యాపారంగా కాకుండా సామాజికసేవగా చూడాలన్న రాజ్యాంగ స్ఫూర్తితో ఒక స్వచ్ఛంద సంస్థ ప్రభుత్వ అనుమతులతో కొన్ని దశాబ్దాలుగా వరంగల్ నగరంలో అనేక విద్యా సంస్థలతోపాటు ఆసుపత్రిని, వైద్య కళాశాలను స్థాపించింది. పైసా ఖర్చు లేకుండా ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తోంది. అరుదైన శస్త్రచికిత్సలు, వైద్య పరీక్షలతో ప్రజల ప్రశంసలు అందుకుంటోంది వరంగల్ నగరంలోని మెడికేర్ జనరల్ హాస్పిటల్. దివంగత ఫాదర్ కొలంబో ఆలోచనల నుంచి, సేవే లక్ష్యంగా పురుడుపోసుకున్న వరంగల్ మెడికేర్ హాస్పిటల్... ఛైర్మన్ బిషప్ ఉడుముల బాల, డైరెక్టర్ ఫాదర్ చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో వరంగల్‌తోపాటు తెలంగాణలోనే ప్రముఖ దవాఖానగా పేరు సంపాదించింది. హాస్పిటల్ ప్రారంభమై 20 సంవత్సరాలకుపైగా గడిచినప్పటికీ ఆసుపత్రి సేవలను పేదలకు మరింత చేరువ చేసేందుకు ప్రయత్నిస్తోంది.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

పైసా ఖర్చులేకుండా అనేక శస్త్రచికిత్సలు

పల్లెల్లోనూ ఫ్రీ మెడికల్ క్యాంపులు..

పేదలకు వరం

వరంగల్ మెడికేర్ జనరల్ హాస్పిటల్

ఉచితంగా ఆధునిక వైద్యం

అందుబాటులో అత్యాధునిక పరికరాలు

- లోపలి పేజీల్లో

తాత్కాలిక వెనుకంజ

కగార్ ఆపరేషన్ పేరుతో కొనసాగుతున్న శత్రువు దుష్ట పథకం

మావోయిస్టు నిర్మూలన కోసం సెక్యూరిటీ క్యాంపులు, పోలీస్ కూంబింగ్ లు, దాడులు

తెలంగాణలో తమ పార్టీ తాత్కాలిక వెనుకంజ వేసి అనేక ప్రతికూలతలను ఎదుర్కొంటుందని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రకటించింది. మావోయిస్టు నిర్మూలన కోసం శత్రువు సెక్యూరిటీ క్యాంపులు ఏర్పరిచారని, రోడ్లు, కమ్యూనికేషన్, హ్యూమన్, సాంకేతిక నిఘా వ్యవస్థ, వందలాది శత్రువు పోలీసు బలగాల కూంబింగ్ లు, దాడులు విప్లవోద్యమ పురోగమనానికి ఆటంకంగా మారాయని పేర్కొంది. అయినప్పటికీ దృఢ సంకల్పంతో ప్రతికూలతలను అధిగమించి అనేక త్యాగాలు చేస్తూ పార్టీ ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పీఎల్ జీఏ) నిలదొక్కుకుంటున్నదని, శక్తి మేరకు గెరిల్లా యుద్ధాన్ని కొనసాగిస్తున్నదని తెలిపింది. డిసెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలో పీఎల్ జీఏ 24 వ వార్షికోత్సవాలను విప్లవోత్సవంతో జరుపుకోవాలని పిలుపునిచ్చింది. సోమవారం నుంచి పీఎల్ జీఏ వార్షికోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పేరుతో శనివారం ఒక ప్రకటన విడుదలైంది. పీఎల్ జీఏ వార్షికోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ, మైదాన, పట్టణ ప్రాంతాల్లో జరపాలని విప్లవ ప్రజలు, పార్టీ శ్రేణులు, కమిటీలకు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. **- అక్షరదర్బార్, వరంగల్**

- వార్షిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 254 మంది వీరగెరిల్లాలు మృతి
- రాష్ట్రంలో పది మంది విప్లవకారులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వం
- 2026 మార్చి వరకు మావోయిస్టు పార్టీని నిర్మూలించాలని ప్లాన్ అమలు
- ప్రతికూలతలను అధిగమించి నిలదొక్కుకుంటున్న పీఎల్ జీఏ
- డిసెంబర్ 2 నుంచి 8 వరకు పీఎల్ జీఏ వార్షికోత్సవాలు జరుపుకోవాలి
- మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరుతో ప్రకటన విడుదల

06

రైతులకు గుడ్‌న్యూస్

- రూ.2 లక్షల రుణమాఫీ నిధులు విడుదల
- 3.14 లక్షల మంది ఖాతాల్లో జమకానున్న రూ.2,747.67 కోట్లు..
- అన్నదాతల హర్షాతిరేకం

06

కేయూపై ప్రత్యేక దృష్టి

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై వర్సిటీలో సమీక్ష
- హాజరైన వీసీ, రిజిస్ట్రార్, ఎమ్మెల్యేలు, ఎంపీ..

06

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

- నియామక ఫైల్‌పై గవర్నర్ సంతకం
- డిసెంబర్ 2న పదవీ బాధ్యతలు ..
- డిసెంబర్3తో ముగియనున్న మహేందర్ రెడ్డి పదవీకాలం..
- స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్న సీనియర్ ఐఏఎస్
- ప్రస్తుతం విద్యాశాఖ, గవర్నర్ ముఖ్య కార్యదర్శిగా విధులు..
- బుర్రా వెంకటేశం స్వస్థలం జనగామ జిల్లా ఓబుల్ కేశ్వాపురం..

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్గా బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. బుర్రా వెంకటేశం నియామక ఫైల్పై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సంతకం చేశారు. ఈ మేరకు రెండ్రోజుల్లో ఉత్తర్వులు జారీకానున్నాయి. టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం డిసెంబర్ 2న పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి పదవీ కాలం డిసెంబర్ 3న ముగియనుంది. ఈనేపథ్యంలో బుర్రా వెంకటేశం ఐఏఎస్కు స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. 1995 ఐఏఎస్ బ్యాచ్కు చెందిన బుర్రా వెంకటేశం సర్వీస్ 2028 ఏప్రిల్ 10 వరకు ఉంది. బుర్రా వెంకటేశం ప్రస్తుతం విద్యాశాఖ, గవర్నర్ ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీజీపీఎస్సీ చైర్మన్గా జనవరిలో మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిని నియమించింది. ఆయనతో పాటు మరో ఐదుగురు సభ్యులుగా నియమితులయ్యారు. ఈమేరకు అప్పటి గవర్నర్ తమిళిసై ఆమోద ముద్ర వేయగా, అనంతరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాధ్యతలు స్వీకరించారు. తాజాగా మహేందర్ రెడ్డి పదవీకాలం డిసెంబర్ 3తో ముగియనున్న నేపథ్యంలో బుర్రా వెంకటేశంను నూతన చైర్మన్గా నియమించారు.

రెండో ప్రయత్నంలో స్టేట్ టాపర్ ..

సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం స్వస్థలం ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ పరిధిలోని ఓబుల్ కేశ్వాపురం. నిరుపేద గౌడ కుటుంబం నుంచి వచ్చారు. చిన్న తనంలోనే తండ్రిని కోల్పోవడం.. రెక్కాడితే డొక్కాడని పరిస్థితి నుంచి అంచెలంచెలుగా ఎదిగారు. ఐఏఎస్ కావాలనే లక్ష్యంతో కఠోర శ్రమతో చదవడం మొదలుపెట్టారు. హిస్టరీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఆప్షనల్ సబ్జెక్టులుగా తీసుకుని 1990లో తొలిసారి సివిల్స్ రాశారు. తొలి ప్రయత్నంలోనే సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్‌లో ఉద్యోగం సాధించారు. 1993 జనవరిలో బెంగుళూరులో కస్టమ్స్ అధికారిగా చేరారు. మళ్లీ రెండో ప్రయత్నంలో ఆంత్రోపాలజీ, తెలుగు లిటరేచర్ ఆప్షనల్ సబ్జెక్టులుగా తీసుకుని కోచింగ్ లేకుండానే సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యారు. రెండో ప్రయత్నంలో జాతీయస్థాయిలో 15వ ర్యాంకుతోపాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1వ ర్యాంకు సాధించి టాపర్‌గా నిలిచారు.

ఏఈఈ అక్రమాస్తులు రూ. 150 కోట్లపైనే..

- నిఖేశ్ కుమార్ నివాసంతోపాటు
- రాష్ట్రవ్యాప్తంగా 30 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు..
- ఫాంహౌజ్‌లతోపాటు భారీగా వ్యవసాయ భూములు, భవనాల పత్రాలు లభ్యం..
- కేజీల కొద్దీ బంగారం స్వాధీనం !
- రూ.2.50 లక్షలు డిమాండ్ చేసి గతంలో పట్టుబడిన నిఖేశ్..

అక్షరదర్బార్, హైదరాబాద్ : అవినీతి నిరోధక శాఖ వలకు మరో భారీ లంచావతారం చిక్కింది. అక్రమంగా వందల కోట్లు కూడబెట్టిన లంచగొండి ఆఫీసర్ ఆట కట్టించారు ఏసీబీ అధికారులు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నీటిపారుదల శాఖ ఏఈఈ నిఖేశ్ కుమార్ నివాసంలో ఏబీసీ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచే అధికారులు నిఖేశ్ బంధువులతోపాటు స్నేహితుల ఇండ్లలో కలిపి మొత్తం 30 ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. ఇప్పటి వరకు జరిపిన సోదాల్లో ఫాంహౌజ్‌లతోపాటు భారీగా వ్యవసాయ భూములు, భవనాలు ఉన్నట్లు గుర్తించారు. కేజీల కొద్ది బంగారు కనుగొన్నారు. ఇప్పటి వరకు గుర్తించిన అక్రమాస్తుల విలువ మార్కెట్ విలువ ప్రకారం.. దాదాపు 150 కోట్లపైనే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రెడ్హిల్స్‌లోని రంగారెడ్డి జిల్లా ఎస్ఈ కార్యాలయంలో రూ.లక్ష లంచం తీసుకుంటూ ఏఈ నిఖేశ్ గతంలో పట్టుబడ్డాడు. ఒక అనుమతి కోసం దరఖాస్తుదారుడి నుంచి రూ.2,50,000 డిమాండ్ చేసి, ఈఈ బన్సీలాల్, మరో ఏఈ కార్తీక్‌తో కలిసి నిఖేశ్ ఏసీబీకి చిక్కాడు.

లగచర్లలో ఇండస్ట్రియల్ కారిడార్

భూసేకరణకు సర్కార్ నోటిఫికేషన్

అక్షరదర్బార్, హైదరాబాద్: హైదరాబాద్ – లగచర్లలో ఫార్మా విలేజ్ స్థానంలో ఇండస్ట్రియల్ కారిడార్ భూసేకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. దుద్యాల మండలంలో దీన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈక్రమంలో మండలంలోని లగచర్లలో 110.32 ఎకరాలు, పోలేపల్లిలో 71.39 ఎకరాల భూసేకరణ కోసం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేశారు. రైతులు, స్థానికుల ఆందోళనల నేపథ్యంలో అంతకుముందు ఇక్కడ ఫార్మా విలేజ్ కోసం ఇచ్చిన భూసేకరణ నోటిఫికేషన్‌ను ఈ నెల 29న ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే.

చికిత్సపొందుతూ యువతి మృతి

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అప్సర(30) అనే యువతి అనుమానాస్పదంగా మృతి చెందింది. మృతురాలి బంధువులు ఆస్పత్రి ముందు మృతదేహంతో కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. శుక్రవారం రాత్రి చనిపోయిన శనివారం ఉదయం వరకు కూడా తమకు సమాచారం ఇవ్వలేదని మృతురాలి బంధువులు ఆరోపించారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరించారు. మృతురాలు చికిత్స పొందిన ఆసుపత్రిలోనే స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తుంది. శుక్రవారం రాత్రి విధులకు హాజరైనట్లు బంధువులు తెలిపారు.

శ్రీకాంత్ కుటుంబానికి మొబైల్ యూనియన్ చేయూత

అక్షర దర్బార్,తొర్రూరు : ఆగస్టులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుర్ర శ్రీకాంత్ కుటుంబానికి శనివారం తొర్రూరు మండల మొబైల్ యూనియన్ సభ్యులు రూ.30,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మొబైల్ యూనియన్ మండల అధ్యక్షుడు జూలూరి కిరణ్ మాట్లాడుతూ...శ్రీకాంత్ అకాల మరణం తీరని లోటని, వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

యూనిఫాం ధరిస్తే గర్వపడాలి

- సీపీ అంబర్ కిషోర్ ఝా
- ట్రైనింగ్ పూర్తిచేసుకున్న 578 కానిస్టేబుళ్ళతో భేటీ..
- వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోస్టింగ్స్..

అక్షరదర్బార్, హన్మకొండ: పోలీస్ ఉద్యోగంలో చేరి ఖాకీ యూనిఫారాన్ని ధరిస్తునందుకు గర్వపడాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా నూతన పోలీస్ కానిస్టేబుళ్ళకు సూచించారు. తొమ్మిది నెలలు ట్రైనింగ్ పూర్తి చేసుకొని నూతనంగా బాధ్యతలు చేపట్టిన 578 పోలీస్ కానిస్టేబుళ్ళతో శనివారం సమావేశమయ్యారు. ఇటీవల వివిధ పోలీస్ శిక్షణ కేంద్రాల్లో శిక్షణ పూర్తి చేసుకున్న 376 మంది సివిల్ కానిస్టేబుళ్ళు ఇందులో పురుషులు 244 మంది కాగా, 123 మంది మహిళా పోలీస్ కానిస్టేబుళ్ళు వున్నారు. అలాగే శిక్షణ పూర్తి చేసిన వారిలో ఆర్మ్డు రిజర్వ్ విభాగానికి చెందిన మొత్తం 211 మందిలో 168 పరుషులు కాగా, 43 మంది మహిళ ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుళ్లు వున్నారు. ఈ సందర్భంగా 376 మంది సివిల్ పోలీస్ కానిస్టేబుళ్ళకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లకు కేటాయిస్తు పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో సెంట్రల్ జోన్ పరిధిలో 145 మంది కానిస్టేబుళ్ళు, వెస్ట్‌జోన్‌కు 119 మంది, ఈస్ట్ జోన్ పరిధిలో 68 కానిస్టేబుళ్ళు కాగా, మరో ఐదుగురు కానిస్టేబుళ్ళను ఇతర విభాగాలకు కేటాయించారు. నూతన పోలీస్ కానిస్టేబుళ్ళను ఉద్యేశిస్తూ సీపీ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించే అవకాశం కేవలం పోలీసులకు మాత్రమే సాధ్యమన్నారు. విధి నిర్వహణలో ఎన్ని ఒతిళ్ళు వచ్చినా కంగారు పడకుండా ఓర్పు, సహనంతో విధులు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో అదనపు డీసీపీలు రవి, సురేష్‌కుమార్, ఏవో రామకృష్ణ, ఏసీపీ అనంతయ్య, ఆర్.ఐలు స్పర్జన్‌రాజ్, శ్రీనివాస్, శ్రీధర్‌తోపాటు పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

645 పడకలు..
15 ఆపరేషన్ థియేటర్లు

వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలోని మెడికేర్ దవాఖానలో మొత్తం 645 బెడ్లు ఉన్నాయి. రెండు వందల మందికి పైగా నిష్ణాతులైన, అనుభవజ్ఞులైన, ప్రముఖ వైద్యులు, సూపర్ స్పెషలిస్ట్ కన్సల్టెంట్‌లు విధులు నిర్వహిస్తున్నారు. 15 ఆపరేషన్ థియేటర్లు ఉండగా అందులో 6 మైనర్ ఓటీలు ఉన్నాయి. అత్యాధునిక డయాలసిస్ కేంద్రం, CT స్కాన్, ఎక్స్ రే , క్యాట్ ల్యాబ్ అందుబాటులో ఉన్నాయి. అంతేగాక.. దవాఖానకు అనుబంధంగా మెడికల్ కళాశాలతోపాటు నర్సింగ్, పారా మెడికల్ కళాశాలతో పాటు, అల్లాయిడ్ హెల్త్ సైన్సెస్ డిగ్రీస్థాయి నర్సింగ్ కళాశాలకు నూతనంగా అనుమతి లభించింది.

ప్రభుత్వం ప్రజలకు అందించలేని ఎన్నో సేవలను ఈరోజు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్నాయి. విద్య, వైద్యం వ్యాపారంగా కాకుండా సామాజికసేవగా చూడాలన్న రాజ్యాంగ స్ఫూర్తితో ఒక స్వచ్ఛంద సంస్థ ప్రభుత్వ అనుమతులతో కొన్ని దశాబ్దాలుగా వరంగల్ నగరంలో అనేక విద్యా సంస్థలతోపాటు ఆసుపత్రిని, వైద్య కళాశాలను స్థాపించింది. పైసా ఖర్చు లేకుండా ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తోంది. అరుదైన శస్త్రచికిత్సలు, వైద్య పరీక్షలతో ప్రజల ప్రశంసలు అందుకుంటోంది వరంగల్ నగరంలోని మెడికేర్ జనరల్ హాస్పిటల్. దివంగత ఫాదర్ కొలంబో ఆలోచనల నుంచి, సేవే లక్ష్యంగా పురుడుపోసుకున్న వరంగల్ మెడికేర్ హాస్పిటల్... చైర్మన్ బిషప్ ఉడుముల బాల, డైరెక్టర్ ఫాదర్ చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో వరంగల్‌తోపాటు తెలంగాణలోనే ప్రముఖ దవాఖానగా పేరు సంపాదించింది. హాస్పిటల్ ప్రారంభమై 20 ఏళ్లుకు పైగా అయినప్పటికీ ఆసుపత్రి సేవలను పేదలకు మరింత చేరువ చేసేందుకు ప్రయత్నిస్తోంది. 645 బెడ్లు, 15 ఆపరేషన్ థియేటర్లు, 200కుపైగా వైద్యులు, 600పైగా సిబ్బంది 24/7 విధులు నిర్వహిస్తున్నారు.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

పేదలకు వరం

వరంగల్ మెడికేర్ జనరల్ హాస్పిటల్

ఉచితంగా ఆధునిక వైద్యం

- అందుబాటులో అత్యాధునిక పరికరాలు
- పైసా ఖర్చులేకుండా అనేక శస్త్రచికిత్సలు
- పల్లెల్లోనూ ఫ్రీ మెడికల్ క్యాంపులు..
- మాతా శిశు సంరక్షణ కార్డుతో ఫ్రీ డెలివరీలు

645 బెడ్లు, 15 ఆపరేషన్ థియేటర్లు, 200కు పైగా వైద్యులు..

వేల మందికి ప్రాణదానం..

2002లో వరంగల్‌లో మెడికేర్ దవాఖాన ప్రారంభమైనప్పటి నుంచి నేటి దాకా వేల మంది ప్రాణాలు నిలిపింది. క్యాథలిక్ గురువు, మెడికేర్ హాస్పిటల్ చైర్మన్ ఉడుముల బాల ఆధ్వర్యంలో వైద్యబృందం.. సిబ్బంది 24\7 విధులు నిర్వహిస్తోంది. అనేక గ్రామాల్లో 300లకుపైగా హెల్త్ క్యాంపులు నిర్వహించి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి అవసరమైన వాళ్లకు ముందులను అందజేస్తోంది. ఐదుగురు డాక్టర్లు, పదిమంది నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ బృందం ఊరూరా వైద్య శిబిరాలు నిర్వహిస్తోంది. వ్యాధి నిర్ధారణ అయినవాళ్లు.. అనారోగ్యంతో బాధపడుతున్న రోగులను ప్రత్యేక వాహనంలో హాస్టిటల్‌కు తీసుకొచ్చి చికిత్స అందిస్తోంది. పూర్తిగా ఆరోగ్యం మెరుగుపడిన తర్వాత దవాఖాన వాహనంలోనే తిరిగి ఇంటికి పంపుతున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ దవాఖానల్లో వేలు, లక్షల రూపాయల ఖర్చయ్యే ట్రీట్‌మెంట్‌ను ఇక్కడి వైద్యులు ఫ్రీగా అందజేస్తున్నారు. కేవలం హెల్త్ క్యాంప్‌ల ద్వారానే ఇప్పటి వరకు సుమారు 60 నుంచి 70 వేల మందికిపైగా రోగులు దవాఖానలో చికిత్స పొందడం విశేషం. బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి 100కుపైగా రక్తదాన శిబిరాలు నిర్వహించారు.

మాతా శిశు సంరక్షణ కార్డు..

మాతా శిశు ఆరోగ్య రక్ష కార్డును ప్రారంభించి దాని ద్వారా ఉచిత డెలివరీలు చేస్తున్నారు. ఈ కార్డును ఉచితంగానే అందించడంతోపాటు ఉచితంగా డాక్టర్ కన్సల్టెన్సీతో పాటు 3 నెలల గర్భవతి అయినప్పటి నుంచి డెలివరీ అయిన తర్వాత మరో ఏడాదిపాటు ఈ కార్డు వ్యాలిడిటీ ఉండేలా ఆసుపత్రి యాజమాన్యం అందుబాటులోకి తీసుకువచ్చింది. మేనేజ్‌మెంట్ వినూత్న ఆలోచనతో అనేక మంది పేదలకు లబ్ధి జరుగుతోంది.

ముఖ్యమైన వైద్య విభాగాలు..

కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, గ్యాస్ట్రోఎంటరాలజీ, న్యూరాలజీ, సాధారణ చికిత్స, కార్డియోథొరాసిక్, మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, అనాస్థిసియోలజీ, యూరాలజీ, ఫిజియోథెరపీ, అత్యవసర వైద్యం, రేడియాలజీ, చెవి, ముక్కు, గొంతు, పల్మో నాలజీ, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, గైనకాలజీ, న్యూరోసర్జరీ విభాగాల్లో ప్రస్తుతం వైద్య సేవలు అందుతున్నాయి.

ప్రజలకు 135 ప్రొసీజర్ చికిత్సలు

వైద్య కళాశాల అందుబాటులో ఉంటే చాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 135 ప్రొసీజర్ ప్రకారం 135 చికిత్సలు చేయవలసి ఉంటుంది. ఇందులో భాగంగా ప్రభుత్వం అందించే ఆరోగ్య శ్రీ పథకంతోపాటు ఛారిటీ సేవల్లో భాగంగా యాజమాన్యం 24 గంటలలో ఎప్పుడైనా ఎటువంటి వైద్య సహాయం కోసమైనా ఉచితంగా సేవలందించేందుకు తమ వైద్య విభాగాల వైద్యులను, నర్సింగ్ సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నారు. అపెండిసైటిస్, గాల్ బ్లాడర్ స్టోన్, హెర్నియా, డయాలసిస్, వెన్నుపూసకు సంబంధించిన ఆపరేషన్లు, గర్భసంచి, ముక్కుకు సంబందించిన ఆపరేషన్లు ఉచితంగా చేస్తారు.

ఫాతిమా నగర్ చరిత్రలో...

1949లోనే వరంగల్ పేదలకు విద్య, వైద్య సేవలు అందించడం కోసం 71 ఎకరాల భూమిని కొనుగోలు చేసి దానికి "ఫాతిమానగర్" అని పేరు పెట్టారు. అనంతరం బిషప్ హౌస్ నిర్మా ణం అనుమతి పొందారు. 1952, డిసెంబర్ 22న వరంగల్, నల్గొండ, ఖమ్మ ం, కరీంనగర్ నాలుగు జిల్లాలను వరంగల్ డయాసెస్‌గా ఏర్పాటు చేశారు. 1953 మే 13న బిషప్ అల్ఫొన్సస్ బెరెట్టా అధికారికంగా డయాసెస్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం బిషప్ హౌస్, ఫాతిమా హై స్కూల్ (1953), సెయింట్ అన్న్ హాస్పిటల్ (1954), సెయింట్ గాబ్రియెల్ హై స్కూల్ (1955), సెయింట్ పియస్ ఎక్స్ సెమినరీ (1956), ఫాతిమా కేథడ్రల్ (1962) నిర్మా ణాలు జరిగాయి. 1988లో ఫాతిమా కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రారంభమైంది. బిషప్ కొలంబో విద్యా నికేతన్ జూనియర్ కాలేజీ, విద్యా జ్యోతి డిగ్రీ & పి.జి. కాలేజీ, క్రీస్తు జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ద్వారా వివిధ కాలేజీలు స్థాపించారు.

ఫాదర్ ఉడుముల బాల నేతృత్వంలో..

వరంగల్ హంటర్ రోడ్ నుంచి ఉర్సు గుట్ట వైపు వెళ్లుతుండగా కనిపించే మెడికేర్ జనరల్ ఆసుపత్రిని ఫాదర్ కొలంబో తీసుకుని అభివృద్ధి చేయగా వారి వారసత్వంగా ఫాదర్ కొలంబో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎఫ్. సీ.ఐ.ఎం. ఎస్)ను బిషప్ ఉడుముల బాల చైర్మన్‌గా స్థాపించారు. ఆసుపత్రి డైరెక్టర్ ఫాదర్ చిన్నపరెడ్డి, మెడికల్ కళాశాల డైరెక్టర్ ఫాదర్ తరుణ్ రెడ్డితోపాటు మరికొంత మంది డైరెక్టర్లు పర్యవేక్షణలో వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం కోసం అనునిత్యం కృషి చేస్తున్నారు.

మెడికల్ కాలేజీని ఉన్నతంగా తీర్చిదిద్దుతాం..

ఫాదర్ కొలంబో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎఫ్. సీ.ఐ.ఎం. ఎస్) పేరుతో ఉన్న మెడికల్ కళాశాలలో చదివే మెడికోలను ఉన్నతమైన వైద్య నిపుణులుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం. అవసరమైన ఎక్విప్ మెంట్స్ అన్నింటిని యాజమాన్యం సమకూర్చడం జరిగింది. ఇక్కడ చదివే విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ప్రత్యేక గుర్తింపు పొందేలా మా వైద్య విద్య విధానం ఉండేలా చర్యలు చేపట్టాం.

–మెడికల్ కాలేజీ డైరెక్టర్ తరుణ్ రెడ్డి



నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నాం.. వరంగల్, కరీంనగర్, ఖమ్మం ప్రాంతంలోని నిరుపేద, పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్య సేవలు అందించే లక్ష్యంతోనే మెడికేర్ జనరల్ హాస్పిటల్ స్తాపించాం. మరింత నాణ్యమైన వైద్యాన్ని ఇక్కడి ప్రజలకు అందించాలని ఫాదర్ కొలంబో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశాం. వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచాలనే సదుద్దేశ్యంతో చారిటీ సేవలతో కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నాం. - మెడికేర్ జనరల్ హాస్పిటల్ చైర్మన్ బిషప్ ఉడుముల బాల

ప్రతి పేషెంట్‌పై ప్రత్యేక శ్రద్ధ

మా ఆసుపత్రికి ప్రతి రోజు వచ్చే పెషెంట్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతాం. రోగ పరీక్షల నుంచి మొదలుకుని ఆపరేషన్ల వరకు దగ్గరగా పర్యవేక్షిస్తూ నర్సింగ్ స్టాఫ్‌తో సేవలు అందేలా చూస్తున్నాం. మెడికల్ కాలేజితో కూడిన ఆసుపత్రి అయినందున మా ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. పేదలు, మధ్య తరగతి వారికి కార్పొరేట్ వైద్యం అందిస్తున్నాం.

- మెడికేర్ జనరల్ హాస్పిటల్ డైరెక్టర్ చిన్నపరెడ్డి

- అవినీతి అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి
- భూములు కబ్జా కాకుండా చూడాలి
- సింగరేణి యాజమాన్యాన్ని కోరిన కార్మిక సంఘాల నేతలు

సింగరేణిలో కబ్జాకు గురైన భూములను

స్వాధీనం చేసుకోవాలి

అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అన్యాక్రాంతమైన విలువైన సింగరేణి భూములను సమగ్ర విచారణ జరిపి స్వాధీనం చేసుకోవాలని, భూ ఆక్రమణదారులకు వత్తాసు పలుకుతున్న సంబంధిత విభాగాల కొందరుఅధికారులు సిబ్బందిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, మునుముందు కూడా సింగరేణి భూమి అన్యాక్రాంతం కాకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సింగరేణి గుర్తింపు, ఏరియా ప్రాతినిధ్య సంఘాలతో పాటు పలు సింగరేణి కార్మిక సంఘాల నేతలు సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు .

- సింగరేణి సిఎండికి లేఖ రాస్తాం

- మోటపలుకుల రమేష్ , భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ కార్యదర్శి, ఏఐటీయూసీ

భూపాలపల్లి ఏరియాలో సింగరేణి భూముల అన్యాక్రాంతమైన విషయమై సమగ్ర సర్వే, విచారణ జరిపి అన్యాక్రాంతమైన సింగరేణి భూములను వెంటనే సింగరేణి సంస్థ స్వాధీన పరుచుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ యూనియన్ తరపున సింగరేణి సీఎండీ ఎన్ .బలరాంకు లేఖ రాస్తాం. ఏఐటీయూసీ యూనియన్ రెండవసారి గుర్తింపు సంఘంగా గెలుపొందిన సమయంలో భూపాలపల్లి ఏరియాలో సింగరేణి సంస్థ కార్మికుల కేటాయించిన ప్లాట్స్ ను కొందరు కార్మికులు సింగరేణి యాజమాన్యానికి అప్పగించిన సమయంలో తిరిగి కార్మికులకు కేటాయించాలని, అదేవిధంగా సింగరేణి రిటైర్డ్ కార్మికులకు, వారి పిల్లలకు స్థానిక భూనిర్వాసిత కుటుంబాలకు మెయిన్ రోడ్డు పక్కన ఉన్న సింగరేణి భూమిలో జీవనోపాధి కోసము టేలాలు పెట్టుకోవడానికి అనుమతించాలని గతంలో స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో తమ యూనియన్ సింగరేణి యాజమాన్యాన్ని కోరడం జరిగింది. ఈ ప్రతిపాదనను స్థానిక సింగరేణి యాజమాన్యం అప్పట్లో కార్పొరేట్ కు పంపించారు. ఈ ప్రతిపాదనను సింగరేణి యాజమాన్యం తిరస్కరించింది. లక్షలాది రూపాయలు పెట్టి సింగరేణి సంస్థ ప్రైవేట్ పట్టాదారుల నుండి భూమిని భూసేకరణ జరిపి తీసుకుందని కార్పొరేట్ అధికారుల అనుమతి లేకుండా కంపెనీ స్థలాలను, ప్లాట్లను ఎవరికి కేటాయించరాదాని, అదే సమయంలో కంపెనీ ఆధీనంలో ఉన్న స్థలాల ఆక్రమణను నిరోధించాలని సింగరేణి యాజమాన్యం అప్పట్లో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అప్పటి స్థానిక సింగరేణి యాజమాన్యం కంపెనీ ఆదేశాలను తు .చ తప్పకుండా పాటించింది. ఇటీవల కాలంలో భూపాలపల్లి ఏరియాలో కొందరు అధికారులు ప్రలోభాలకు గురై కార్పొరేట్ ఆదేశాలకు భిన్నంగా ప్రైవేటు వ్యక్తులకు సింగరేణి స్థలాలలో అనుమతించారు. కోట్లాది రూపాయల విలువైన సింగరేణి భూమిని కొందరు ప్రైవేటు వ్యక్తుల ఆక్రమించి పక్కా నిర్మాణాలు జరుపుకున్నారు. భూపాలపల్లి ఏరియాలో జరుగుతున్న భూ అక్రమణల విషయాన్ని సీరియస్ గా తీసుకొని, ప్రైవేటు వ్యక్తులు పాల్పడిన సింగరేణి భూఆక్రమణలపై సెంట్రల్ ఎస్టేట్ విభాగం, సింగరేణి విజిలెన్స్ విభాగం చేత సమగ్ర సర్వేతో పాటు, విచారణ చేయించి సింగరేణి సంస్థ స్థలాలను ఆక్రమించిన వ్యక్తులపై కఠినమైన చర్యలు సింగరేణి యాజమాన్యం తీసుకోవాలి. భూపాలపల్లి ఏరియాలో రూ. కోట్లాది రూపాయల విలువైన సింగరేణి సంస్థ భూమిని పెద్ద ఎత్తున భూ ఆక్రమణలకు పాల్పడుతున్న వారిని వదిలి, కోడిగుడ్డు పై ఈకలు పీకిన సామెత చందంగా సింగరేణి కార్మికులు కొన్ని సందర్భాలలో క్వార్టర్స్, బ్యారెక్స్ సరిపోక ముందు, వెనుక ఉన్న స్థలాలలో కార్మిక సోదరులు షెడ్లు వేయించుకుంటే తొలగించాలని ఒత్తిడి చేయించడాన్ని ఏఐటీయూసీ యూనియన్ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. మైదానం లాంటి క్వార్టర్లను అధికారులకు కేటాయిస్తున్న యాజమాన్యం. పిచ్చుక గూళ్ళ లాంటి క్వార్టర్లు, బ్యారెక్స్ లను కార్మికులకు కేటాయించి ఆపై వేధించడం సరికాదన్నారు. ఇలాంటి తారతామ్యము ఉన్నప్పుడు అధికారులు, కార్మికులు ఒకే కుటుంబము ఎలా అవుతుందని సింగరేణి యాజమాన్యాన్ని రమేష్ ప్రశ్నించారు. సింగరేణి గుర్తింపు, ఏరియా ప్రాతినిధ్య సంఘాలుగా గెలుపొందిన కార్మిక సంఘాలకు మాత్రమే కంపెనీ స్థలాలలో ఆఫీస్ భవనాలను నిర్మించుకోవాలని సంస్థ నిబంధనలు ఉన్నప్పటికీ, ఇందుకు భిన్నంగా సింగరేణి స్థలాలలో కొన్ని కార్మిక సంఘాలు ఆఫీసు భవనాలను నిబంధనలకు విరుద్ధంగా నిర్మించుకున్నాయి.

- కబ్జా భూములను స్వాధీనం చేసుకోవాలి

పసునూటి రాజేందర్, కేంద్ర కమిటీ కార్యదర్శి, ఐఎన్ టీయూసీ

సింగరేణి భూములు ఎక్కడ అన్యక్రాంతమైనా తిరిగి వెంటనే స్వాధీన పరుచుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరుతున్నాం. భూపాలపల్లి ఏరియాలో విలువైన సింగరేణి భూమిని కబ్జా చేసి పక్కా భవనాలు నిర్మించుకున్నారు. వీటన్నిటిపై సింగరేణి యాజమాన్యం సమగ్ర విచారణ జరిపి సింగరేణి ఆస్తులను పరిరక్షించాలి. భూపాలపల్లి ఏరియాలో సంబంధిత విభాగంలో అవినీతి చోటు చేసుకుందని సింగరేణి కార్మిక వర్గం చర్చించుకుంటుంది. ఈ అవినీతిపై కూడా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు సింగరేణి యాజమాన్యం తీసుకోవాలి.

ప్రశ్నించే గొంతుకై హెచ్ఎంఎస్ నిలుస్తుంది

బత్తిని సుదర్శన్ గౌడ్ , భూపాలపల్లి కమిటీ ఉపాధ్యక్షులు, హెచ్ఎంఎస్

కార్మికుల పక్షాన ప్రశ్నించే గొంతుకై ఎప్పుడైనా హెచ్ఎంఎస్ యూనియన్ నిలుస్తుంది. భూపాలపల్లి ఏరియాలో కోట్లాది రూపాయల విలువైన సింగరేణి భూమిని సింగరేణి యాజమాన్యం వెంటనే స్వాధీన పరుచుకోవాలని కోరుతున్నాం. 'అక్షరదర్బార్' పత్రికలో వాస్తవాలతో కూడిన వరుస కథనాలు భూపాలపల్లి ఏరియా విలువైన సింగరేణి భూమి అన్యాక్రాంతంపై వస్తున్నప్పటికీ కొన్ని కార్మిక సంఘాలు నోరు మెదపక పోవడంలో అంతర్యం ఏమిటని సుదర్శన్ గౌడ్ ప్రశ్నించారు. భూపాలపల్లి ఏరియాలో ఇంత పెద్ద ఎత్తున సింగరేణి భూమి కబ్జాకు గురైతే కొన్ని సంఘాలు స్పందించకపోవడం సోచనీయమని, తగిన సమయంలో ఆ సంఘాలకు కార్మికులే బుద్ధి చెపుతారన్నారు.

రైతుకు 'భరోసా' ఏదీ?

- యాసంగిలోనైనా రైతు భరోసా అందేనా?
- వానాకాలం సీజన్లో అందని వైనం
- యాసంగి సాగుకు సమాయత్తం
- పెట్టుబడి సాయం ఊసెత్తని సర్కారు
- ఆందోళనలో అన్నదాతలు

అక్షర దర్బార్, కేసముద్రం : రైతులకు ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి సాయం రైతు భరోసా కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. వానాకాలం సీజన్ ముగిసింది.యాసంగి వచ్చింది.అయినా ప్రభుత్వం రైతు భరోసా పై స్పష్టత ఇవ్వడం లేదు.కనీసం ఈ సైజన్లోనైనా పెట్టుబడి సాయం అందుతుందా అని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.మండలంలో 26 ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి.కాగా గత ప్రభుత్వం 2018 వానాకాలం నుంచి 2023 యాసంగి వరకు వరుసగా 12సార్లు పెట్టుబడి సాయం అందించింది.సీజన్ ఆరంభానికి ముందే రైతుబంధు ఇవ్వడంతో సకాలంలో రైతులు విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసుకుని పంటలు సాగు చేశారు.2018 వానకాలంలో పథకాన్ని ప్రారంభించి 2018 వరకు ఎకరాకు రూ.4 వేల చొప్పున,ఏడాదికి రూ.8 వేల పెట్టుబడి సాయం అందించారు.అయితే 2019 వానకాలం సీజన్ నుంచి ఎకరాకు రూ.5 వేల చొప్పున ఏడాదికి ఎకరాకు రూ.10 వేలు అందించారు.2023 యాసంగి వరకు గత ప్రభుత్వం మండలానికి కొన్ని కోట్ల రూపాయలను రైతుబంధు రూపంలో రైతులకు అందజేసింది...

- రైతులకు స్పష్టత ఏది...?

గతేడాది డిసెంబర్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి రాగానే రైతు భరోసా ఎకరాకు రూ.7,500 చొప్పున,ఏడాదికి 15 వేలు ఇస్తామని చెప్పారు.కాగా అధికారంలోకి వచ్చి సుమారు 11 నెలలు కావస్తున్న పెట్టుబడి సాయం పై స్పష్టత ఇవ్వలేదు.ఇప్పటికే వానాకాలం సీజన్ గడిచిపోయింది.యాసంగి సీజన్ రానే వచ్చింది. వ్యవసాయ శాఖ అధికారులు సాగు అంచనా సైతం ఖరారు చేశారు.కానీ పెట్టుబడి సహాయానికి సంబంధించి ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. వానాకాలం సీజన్లో ఎలాగూ రైతు భరోసా ఇవ్వలేదు.కనీసం ఈ యాసంగికైనా పెట్టుబడి సాయం అందుతుందా అంటూ రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు..

గందరగోళంగా రుణమాఫీ...

మండలంలో రుణమాఫీ గందరగోళంగా మారింది ఏ ప్రాతిపదికన రుణమాఫీ ఇచ్చారో అర్థంకాని పరిస్థితి నెలకొంది.కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణమాఫీ అన్నారు,కానీ లేనిపోని సాకులు చూపుతూ అనేకమంది రైతులకు మాఫీ చేయలేదు.తెల్ల రేషన్ కార్డు లేని వారికి అధికారులు కుటుంబ నిర్ధారణ చేశారు.కానీ ఇప్పటికీ వారి ఖాతాలో రుణమాఫీ డబ్బులు జమ చేయలేదు.అలాగే కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులకు సైతం మాఫీ చేసిన ప్రభుత్వం మరికొంతమందికి చేయలేదు.ఇదేంటి అని అధికారులను ప్రశ్నిస్తే తమకు ఎలాంటి సమాచారం లేదని చెబుతున్నారు.బ్యాంకర్ల నుంచి ప్రభుత్వం నేరుగా డేటా తీసుకుందని అంటున్నారు.అలాగే రైతు భరోసా సైతం ఏ ప్రాతిపదికన ఇస్తారనేది ఇప్పటివరకు ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు...

పౌష్టికాహారంతోనే పిల్లల్లో ఎదుగుదల

- బాలాజీ విద్యాసంస్థల్లో ఘనంగా న్యూట్రిషన్ డే వేడుకలు
- పాల్గొన్న బాలాజీ డిగ్రీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ మోర్తాల రామరాజు

నర్సంపేట అక్షర దర్బార్#పిల్లలకి చిన్ననాటి నుండే పోషకాహారం అందిస్తేనే వాళ్ళు ఎదుగుదల ఉంటుందని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామరాజు అన్నారు శనివారం నర్సంపేట పట్టణంలోని బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన అక్షరా ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ మరియు అక్షరాధా స్కూల్ లో న్యూట్రిషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి రామరాజు ముఖ్యఅతిథిగా హాజరై వేడుకల్లో పాల్గొన్నారు జాగ్రత్త తీసుకోవాలన్నారు సంపూర్ణ ఆరోగ్యానికి విద్యార్థులకు పౌష్టితమైన ఆహారం అందించి వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలన్నారు ఆరోగ్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ సారయ్య ,ప్రిన్సిపాల్ ఆర్ జ్యోతి, భవాని, భరత్ పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

తాత్కాలిక వెనుకంజ

- కగార్ ఆపరేషన్ పేరుతో కొనసాగుతున్న శత్రువు దుష్ట పథకం
- మావోయిస్టు నిర్మూలన కోసం సెక్యూరిటీ క్యాంపులు, పోలీస్ కూంబింగ్ లు, దాడులు
- వార్షిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 254 మంది వీరగెరిల్లాలు మృతి
- రాష్ట్రంలో పది మంది విప్లవకారులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వం
- 2026 మార్చి వరకు మావోయిస్టు పార్టీని నిర్మూలించాలని ప్లాన్ అమలు
- ప్రతికూలతలను అధిగమించి నిలదొక్కుకుంటున్న పీఎల్ జీఏ
- డిసెంబర్ 2 నుంచి 8 వరకు పీఎల్ జీఏ వార్షికోత్సవాలు జరుపుకోవాలి
- మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరుతో ప్రకటన విడుదల

అక్షరదర్బార్, వరంగల్ : తెలంగాణలో తమ పార్టీ తాత్కాలిక వెనుకంజ వేసి అనేక ప్రతికూలతలను ఎదుర్కొంటుందని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రకటించింది. మావోయిస్టు నిర్మూలన కోసం శత్రువు సెక్యూరిటీ క్యాంపులు ఏర్పరిచారని, రోడ్లు, కమ్యూనికేషన్, హ్యూమన్, సాంకేతిక నిఘా వ్యవస్థ, వందలాది శత్రువు పోలీసు బలగాల కూంబింగ్ లు, దాడులు విప్లవోద్యమ పురోగమనానికి ఆటంకంగా మారాయని పేర్కొంది. అయినప్పటికీ దృఢ సంకల్పంతో ప్రతికూలతలను అధిగమించి అనేక త్యాగాలు చేస్తూ పార్టీ ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పీఎల్ జీఏ) నిలదొక్కుకుంటున్నదని, శక్తి మేరకు గెరిల్లా యుద్ధాన్ని కొనసాగిస్తున్నదని తెలిపింది. డిసెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలో పీఎల్ జీఏ 24 వ వార్షికోత్సవాలను విప్లవోత్సవంతో జరుపుకోవాలని పిలుపునిచ్చింది. సోమవారం నుంచి పీఎల్ జీఏ వార్షికోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పేరుతో శనివారం ఒక ప్రకటన విడుదలైంది. పీఎల్ జీఏ వార్షికోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ, మైదాన, పట్టణ ప్రాంతాల్లో జరపాలని విప్లవ ప్రజలు, పార్టీ శ్రేణులు, కమిటీలకు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ప్రకటనలోని సారాంశం... కగార్ ఆపరేషన్ పేరుతో కొనసాగిస్తున్న శత్రువు దుష్ట పథకానికి తలవంచక భీకర యుద్ధాన్ని త్యాగనిరతి, అసమాన ధైర్యసహసాలతో ప్రతిఘటిస్తూ పీఎల్ జీఏ వార్షిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 254 మంది వీరగిరిల్లాలు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. తెలంగాణ విప్లవోద్యమ కృషిలో కంపెనీ పార్టీ కమిటీ కార్యదర్శి, కమాండర్ సాగర్, జిల్లా కమిటీ సభ్యులు లచ్చన్న, మంగు, వర్గేష్, ఏరియా కమిటీ సభ్యులు తులసి, రాము, మణిరామ్, సీనియర్ పార్టీ సభ్యులు విజేందర్, కోసి, గంగాల్, లక్ష్మణ్, దుర్గేష్, బద్రు, రాజులు 13 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. దళిత, ఆదివాసి, మత మైనారిటీ, పీడిత ప్రజల ప్రజాస్వామిక హక్కుల కోసం దృఢంగా నిలిచి పోరాడిన సాయిబాబా, జేఎన్ఎం కళాకారుడు ఫ్రంట్ జిల్లా కార్యదర్శి రడం శ్రీను అక్టోబర్ 12న అనారోగ్యంతో కన్నుమూశారు. విప్లవోద్యమ కృషిలో తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించిన వీర యోధులకు తెలంగాణ రాష్ట్ర కమిటీ తలవంచి వినమ్రంగా జోహార్లు అర్పిస్తున్నది.

- అర్బన్ నక్సలైట్స్ ముద్ర

దేశవ్యాప్తంగా మావోయిస్టు పార్టీ నిర్మూలన కోసం విప్లవ ప్రతీఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక పథకం అమల్లో భాగంగా ఆపరేషన్ కగార్ చేపట్టి నరసంహార యుద్ధాన్ని కొనసాగిస్తున్న విషయం ప్రజలందరికీ తెలిసిందే. కమ్యూనిస్టు భావజాలాన్ని, ముఖ్యంగా మావోయిస్టు భావజాలాన్ని తుడిచిపెట్టాలని కర్తవ్యం పెట్టుకున్నారు. హిందుత్వ వ్యతిరేక భావజాల సెక్యులర్ శక్తులను అర్బన్ నక్సలైట్స్ అనే ముద్ర వేసి అణిచివేస్తున్నారు. ప్రశ్నించే ప్రజాస్వామిక శక్తుల గొంతుకలను నులిమి వేస్తున్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడానికి ఆర్థిక అభివృద్ధి పేరుతో సులభతర వాణిజ్య విధానం అమలు చేస్తూ కార్పొరేట్ సంస్థల విస్తృత పెట్టుబడులను ఆహ్వానిస్తున్నది. పర్యావరణాన్ని దెబ్బతీసే గనులను, పర్యాటక కేంద్రాలు, ఫార్మాసిటీ, నేవీ రాడారు వంటి వినాసకర అభివృద్ధిని తీవ్రతరం చేస్తున్నది. సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటుపరం, అడవుల, భూముల, వ్యవసాయ, సేవా, పారిశ్రామిక రంగాల కార్పొరేటీకరణ ఇలా సర్వం దేశీయ, విదేశీ దోపిడి వర్గాలకు అప్పగిస్తున్నది. ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కార్పొరేట్ల ప్రయోజనాల కోసం దోపిడి అనుకూల విధానాలను దూకుడుగా అమలు చేస్తుంది. పౌర ప్రాథమిక హక్కులను జీవించే హక్కును కాలరాస్తున్నది.

- అడవుల్లో దళాలపై దాడులు

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం అధికారాన్ని చేపట్టిన సంవత్సర కాలంలో శత్రువు సాయుధ బలగాల ద్వారా కర్రెగుట్ట, రఘునాథపాలెం, దామెరతోగు అడవుల్లో దళాలపై దాడులు చేయించి పదిమంది విప్లవకారులను పొట్టన పెట్టుకుంది. జూన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి మావోయిస్టు పార్టీ నిర్మూలన కోసం మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు బడ్జెట్ తో పాటు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను కేటాయించాలని కోరారు. ఆగస్టు 24న ఛత్తీస్గఢ్ రాష్ట్ర రాజధాని రాయిపూర్ లో జరిగిన సమావేశానికి, అక్టోబర్ 7న న్యూఢిల్లీలో జరిగిన వార్షిక సమావేశానికి రాష్ట్రం నుంచి హాజరవుతూ 2026 మార్చి నాటికి మావోయిస్టు పార్టీని నిర్మూలించాలనే దుష్ట పథకాన్ని అమలు చేయడానికి పూనుకుంటున్నారు. నవంబర్ 11న భద్రాచలం వద్ద సారపాకలో నాలుగు రాష్ట్రాల డీజీపీ అధికారుల సమన్వయ సమావేశం జరిగింది. నేడు, కేంద్ర రాష్ట్ర పాలకులంతా కుమ్మక్కై 2026 మార్చి వరకు డెడ్ లైన్ ప్రకటించి తీవ్రమైన అణిచివేత ప్రయోగిస్తున్నారు.

- దోపిడీ పీడనలు ఉన్నంతకాలం..

దేశవ్యాప్తంగా విప్లవోద్యమ ప్రాంతాలంతటా కార్పెట్ సెక్యూరిటీ వ్యవస్థ సంఘటిత పడి విప్లవోద్యమ ప్రాంతాలు దెబ్బతిని తాత్కాలికంగా వెనుకంజ వేసిన మాట వాస్తవమే అయినప్పటికీ దేశంలో రాష్ట్రంలో రోజురోజుకు పీడిత ప్రజలపై, ప్రత్యేకించి మహిళలపై, మత మైనారిటీలపై, దళితులపై ఆదివాసీలపై దోపిడీ దౌర్జన్యాలు, అణచివేత తీవ్రమవుతూనే ఉన్నాయి. దోపిడి పీడనలు ఉన్నంతకాలం విప్లవాలను శాశ్వతంగా అణచివేయడం అసాధ్యం. దాడులను తిప్పికొడుతూ పార్టీని పీఎల్ జీఏను రక్షించుకుందాం అని తెలంగాణ రాష్ట్ర కమిటీ తెలిపింది.

కేయూపై ప్రత్యేక దృష్టి

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై వర్సిటీలో సమీక్ష
- హాజరైన వీసీ, రిజిస్ట్రార్, ఎమ్మెల్యేలు, ఎంపీ..

అక్షరదర్బార్, హన్మకొండ: వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పరిపాలన భవనం మందిరంలో సమీక్షా

కేయూలో భోజనం చేస్తున్న ఎమ్మెల్యేలు, ఎంపీ

సమావేశం నిర్వహించారు. వీసీ ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, వరంగల్ ఎంపీ కడియం కావ్య హాజరయ్యారు. అనంతరం యూనివర్సిటీ గెస్ట్ హౌస్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మేం గెలిచిన తరువాత ఎమ్మెల్యేలమంతా కలిసికట్టుగా జిల్లాలో ప్రధానంగా గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్, ఎంజీఎం దవాఖాన, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రక్షాళనపై దృష్టి సారించామని అన్నారు. అందులో భాగంగా యూనివర్సిటీలో ఈరోజు సమీక్షనిర్వహించామన్నారు. వచ్చే నెల 23న మళ్లీ సమీక్ష సమావేశం ఉంటుందని, అ రోజు అన్ని రకాల అంశాలపై పూర్తి నివేదికలతో రావాలని, అనంతరం భవిష్యత్ కార్యాచరణ ఉంటుందన్నారు. అనంతరం కాకతీయ విశ్వవిద్యాలయంలోని కామన్ మెస్ సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

బోనస్ వచ్చే.. రైతు మురిసే..

- అకౌంట్లో జమ
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

అక్షర దర్బార్, శాయంపేట : సన్నారకం వరి ధాన్యానికి రూపాయలు 500 బోనస్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు నేరుగా రైతుల అకౌంట్లోనే బోనస్ డబ్బులను జమ చేస్తున్నది. వడ్ల పైసలను సివిల్ సప్లై కార్పోరేషన్ చెల్లిస్తుండగా మరుసటి రోజు బోనస్ పైసలను ఫైనాన్స్ శాఖ జమ చేస్తున్నది. మండలంలోని సూర్య నాయక్ తండ గ్రామంలో ఒడిసిఎంఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రంలో సన్నారకం అమ్మిన రైతులకు బోనస్ జమ కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సెంటర్ ఇంచార్జ్ అజ్మీర రఘు మాట్లాడుతూ సూర్య నాయక్ తండాకు సెంటర్ మంజూరు చేసినందుకు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు మరియు కాంగ్రెస్ మండల,గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల తరపున సీఎం రేవంత్ రెడ్డికి మరియు పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రైతులు దళారులను నమ్మకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి గిట్టుబాటు ధరతో పాటు బోనస్ పొందాలని అన్నారు.

హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

కొనుగోలు కేంద్రాల్లో సన్నారకంధాన్యానికి విక్రయించిన రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ డబ్బులు అదనంగా పడుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం బోనస్ చెల్లిస్తుందా లేదా అనే చర్చ సాగింది ప్రతిపక్షాలు సైతం రైతులకు ఇస్తామన్న బోనస్ సొమ్ము ఇవ్వడం లేదని విమర్శలు గుప్పించాయి ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధర డబ్బులతో పాటు బోనస్ చెల్లిస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రూ.2 లక్షల రుణమాఫీ నిధులు విడుదల

- 3.14 లక్షల మంది ఖాతాల్లో జమకానున్న రూ.2,747.67 కోట్లు..
- అన్నదాతల హర్షాతిరేకం

అక్షరదర్బార్, మహబూబ్‌నగర్: రూ.2 లక్షలు రుణమాఫీ కాని రైతులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వివిధ కారణాల వల్ల ఇప్పటి వరకు రుణమాఫీ కాని రైతుల కోసం తాజాగా రూ.2,747.67 కోట్ల నిధులు విడుదల చేసింది. లబ్ధిదారులకు రుణమాఫీ ప్రాసెస్ లో నెలకొన్న టెక్నికల్ సమస్యలను పరిష్కరించి రుణమాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.ఇప్పటి వరకు రుణమాఫీ కాని 3.14 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.2,747.67 కోట్లు ప్రభుత్వం జమ చేయనుంది. ప్రభుత్వ నిర్ణయంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, తెలంగాణలో అధికారంలోకి వస్తే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్.. ఎన్నికల్లో మాట ఇచ్చినట్లుగానే రెండు విడతల్లో రుణమాఫీ చేసింది. అయితే, సాంకేతిక కారణాలు, వివిధ కారణాల వల్ల కొందరు అర్హులకు రుణమాఫీ జరగలేదు. అర్హులైన 3.14 లక్షల మంది రైతులకు రుణమాఫీ నిధులు కాలేదు. దీంతో టెక్నికల్ సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వం.. తాజాగా మిగిలిన రైతులకు పంట రుణమాఫీ నిధులు విడుదల చేసింది.

తహసీల్దారు కార్యాలయంలోనే తన్నుకున్నరు..

* భూవివాదంలో ఇరు వర్గాల ఘర్షణ !

* పలువురికి గాయాలు.. దవాఖానకు తరలింపు !

అక్షరదర్బార్, ఎల్కతుర్తి : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల తహసీల్దార్ కార్యాలయంలో రెండు వర్గాల మధ్య గొడవ కలకలం రేపింది. భూవివాదం నేపథ్యంలో ఇరు వర్గాలు పరస్పరం దాడులు చేసుకున్నాయి. ఈ ఘర్షణలో పలువురికి గాయాలు కాగా చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించినట్లు తెలిసింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని దండపల్లి గ్రామానికి చెందిన మారుపాక ఆనందం, మారుపాక రాధ భూమి రిజిస్ట్రేషన్ కోసం ఎమ్మార్వో కార్యాలయంలోకి వెళ్లారు. లోపటికి వెళ్ళిన వీరిని ఉప్పలమ్మ అనే మహిళ ఇద్దరు వ్యక్తులతో వచ్చి దాడి చేయడంతో తీవ్ర రక్త స్రావమై గాయాలపాలయ్యారు. తహసీల్దార్ వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన పోలీసులు వచ్చి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. తహసీల్ కార్యాలయ ఆవరణలోనే రెడు వర్గాలు తన్నుకోవడం చర్చనీయాంశమైంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

వైన్స్ షాప్‌లో చోరీ

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్ కళ్యాణి వైన్ షాప్ (నెంబర్ 6) లో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. వైన్ షాపు షట్టర్ తాళాలను దొంగలు పగలగొట్టి వైన్ షాప్ లోకి వెళ్లి షాప్ లో ఉన్న రూ.45 వేల నగదుతో పాటు, విలువైన మద్యాన్ని ,సి సి ఫుటేజ్ హార్డ్ డిస్క్ ను కూడా దొంగలు ఎత్తుకెళ్లారు. షాపు నిర్వాహకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టీజీఎంఎస్ వీటీఏ జిల్లా అధ్యక్షుడిగా నాగేశ్వరరావు

అక్షరదర్బార్, మరిపెడ: తెలంగాణ మోడల్ స్కూల్ ఒకేషనల్ ట్రైనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా మరిపెడ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు మిర్యాల నాగేశ్వర రావు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యత ను వెలికి తీసి సుశిక్షితులను చేయటం జరుగుతుందన్నారు. తన ఎంపికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు ఇంజం శివతో పాటు జిల్లాలోని మోడల్ స్కూల్ ఒకేషనల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ముగ్గురు గుడుంబా విక్రయదారుల అరెస్ట్

అక్షర దర్బార్, శాయంపేట: పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శాయంపేట మండలం నేరేడుపల్లిలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి గుడుంబా తయారుచేసి అమ్ముతున్న కడెం రాజమ్మ , ఒంటిరు కొమురమ్మను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 40 లీటర్లు గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గట్లకానిపర్తికి ఆటోలో గుడుంబా రవాణా చేస్తున్నట్లు సమాచారం మేరకు రూట్ వాచ్ చేసి 20 లీటర్లు గుడుంబాను, ఆటోను స్వాధీనం చేసుకొని దుస్సా నాగరాజు అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు వై. జ్యోతి,డి. సులోచన, హెడ్ కానిస్టేబుల్ విజయేకుమార్, కానిస్టేబుల్ అఖిల్ కుమార్, కాన్స్టేబుల్ పాల్గొన్నారు.

రుణమాఫీపై చర్చకు సిద్ధం..

- మోదీ, కేసీఆర్ రెడీనా.. ?
- 25 లక్షల కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం
- రైతులు ప్రతిపక్షాల ట్రాప్‌లో పడొద్దు
- మాయగాళ్ల మాటలు నమ్మి కేసుల్లో ఇరుక్కోవద్దు
- పాలమూరు రైతుపండుగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- భారీగా హాజరైన అన్నదాతలు..

అక్షరదర్బార్, మహబూబ్‌నగర్: రైతు బిడ్డగా పాలమూరు రైతుల కష్టాలు తనకు తెలుసునని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతులు ప్రతిపక్షాల ట్రాప్‌లో పడవద్దని అన్నారు. రుణమాఫీపై చర్చకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిద్ధమా అని సవాల్ విసిరారు. శనివారం మహబూబ్‌నగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం రైతుపండుగ బహిరంగ సభలో సీఎం రేవంత్ పాల్గొని ప్రసంగించారు. రైతుల కోసం రూ.54 వేల కోట్లు ఖర్చు పెట్టామని, రైతుల కోసం ఇంకా కేటాయించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. గతేడాది నవంబర్ 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరిగాయని తెలిపారు. దొరల గడీలను కూల్చారని చెప్పారు. పాలమూరులో కృష్ణమ్మ పారుతున్నా ప్రజల కష్టాలు తీరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రుణమాఫీ చేశామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని గుర్తుచేశారు. సాగుకు ఉచిత కరెంట్ పేటెంట్ హక్కు కాంగ్రెస్‌దేనని తెలిపారు. ఎవరెవరో వచ్చి పాలమూరును దత్తత తీసుకుంటానని ప్రకటించారని.. ఆయన ఈ జిల్లాకు చేసిందేమీ లేదని అన్నారు. మన ప్రాజెక్టులకు నిధులు ఇచ్చేందుకు కేసీఆర్‌కు మనసు రాలేదని.. ఎంపీగా గెలిపించిన జిల్లాకు కేసీఆర్ ఏం చేశారో చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

బీఆర్ఎస్ మోసం చేసింది..

మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు తర్వాత... ఇన్నాళ్లకు మళ్లీ పాలమూరు బిడ్డ సీఎం అయ్యారని గుర్తు చేశారు. తనకు వచ్చిన అవకాశాన్ని బాధ్యతగా నిర్వర్తిస్తున్నానని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్లందరూ జూనియర్ అయినా తనకు సహకరిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీని పూర్తి చేసిందా అని ప్రశ్నించారు. వడ్డీతో సహా రూ.లక్ష రుణమాఫీ చేస్తామని బీఆర్ఎస్ మోసం చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ ఇచ్చింది వడ్డీలకు కూడా సరిపోలేదన్నారు. వరి వేస్తే.. ఉరి వేసుకున్నట్లే అని కేసీఆర్ అనలేదా అని నిలదీశారు. తమ ప్రభుత్వం మాత్రం వరి వేస్తే.. రూ.500 బోనస్ ఇచ్చి.. వరి రైతులకు పండుగ తెచ్చిందని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరానికి రూ.1.02 లక్షల కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు. మూడేళ్లు నిండకుండానే కాళేశ్వరం కూలిందని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది తెలంగాణలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిందని తెలిపారు.

అభివృద్ధిని అడ్డుకోవద్దు

''గతంలో ఎవరూ భూసేకరణ చేయలేదా. ...ప్రాజెక్టులు కట్టలేదా.. పరిశ్రమలు నిర్మించలేదా. నా జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి.. ప్రజలకు ఉపాధి కల్పించాలని భావించాను. మాయగాళ్ల మాటలు విని పరిశ్రమలను అడ్డుకుంటున్నారు. మాయగాళ్ల మాటలు విని లగచర్ల ప్రజలు కేసుల్లో ఇరుకున్నారు. జిల్లాను అభివృద్ధి చేయాలంటే భూసేకరణ చేయాలా.. వద్దా. అధికారులను కొడితే శ్రీశైలం.. సాగర్ ప్రాజెక్టులు పూర్తయ్యేవా. మాయ మాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దు. కేసీఆర్‌కే గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్ హౌస్ ఉంది. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుకు పెద్దపెద్ద ఫామ్‌హౌస్‌లు ఉన్నాయి. ప్రజలను రెచ్చగొట్టి కేసుల పాల్జేసి వాళ్లు వెళ్లి ఫామ్‌హౌస్‌లో ఉంటారు. కేసీఆర్ చేసిన దోపిడీకి ప్రజలు, కాంగ్రెస్ ప్రభుత్వం బలైపోయింది. మల్లన్నసాగర్‌లో భూమి పోతే రైతు చితిపేర్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రైతు మల్లారెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ న్యాయం చేసిందా. భూములు కోల్పోతున్న వారు పరిహారం అడగండి ఇస్తాను. కావాలంటే ఎకరాకు రూ.20 లక్షల పరిహారం అయినా ఇస్తాం. మాయగాళ్ల మాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దు'' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

పరకాలలో కేంద్ర బృందం పర్యటన

- అభివృద్ధి పనులను వివరించిన ఇంచార్జీ కమిషనర్ సుష్మ

కేంద్ర బృందానికి స్వాగతం పలుకుతున్న ఇన్చార్జీ కమిషన్

అక్షర దర్బార్, పరకాల : పరకాల పురపాలక సంఘం పట్టణ అభివృద్ధి పై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలపై శనివారం కేంద్ర సచివాలయ బృందం పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి పై పరకాల కమిషనర్ కే సుష్మ అభివృద్ధి పనులపై సచివాలయ బృందానికి వివరించారు. కార్యక్రమంలో కేంద్ర సచివాలయ బృందం నేతలు బసంత్ నైన్, పంకడు కుమార్ జా, సీమ అగర్వాల్, రమేష్ దేశ్వాజ్, రంజిత్ కుమార్ సింగ్, అంకితవరిని, సుధీర్ యాదవ్,అనవింక గుప్త, హనుమకొండ అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస రావు, ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, మున్సిపల్ సిబ్బంది సిహెచ్ రంజిత్,ఖురేషి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రోహిత్ తదితరులు ఉన్నారు.

గురుకుల పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే తనిఖీ

విద్యార్థులతో మాట్లాడుతున్న గండ్ర

అక్షర దర్బార్,శాయంపేట : కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతోందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. శనివారం శాయంపేట మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి రావు పూలె రెసిడెన్షియల్ పాఠశాల, పెద్దకోడెపాక జెడ్పీ హైస్కూల్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ లతా లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, మాజీ సర్పంచ్ లతా రమణారెడ్డి పాల్గొన్నారు.

నిరంతరం విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఎలాంటి కోతలు లేకుండా నిరంతరం విద్యుత్తును కాంగ్రెస్ ప్రభుత్వము అందిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు శనివారం చిట్యాల మండలం నైన్ పాక గ్రామంలో సుమారు రూ. కోటి 10 లక్షలతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అంతకు ముందు ఒడితల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాణ్యమైన కోతలు లేని విద్యుత్ ను అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. నైన్ పాక సబ్ స్టేషన్ లో మొత్తం మూడు ఫీడర్లు(నైన్ పాక, చైన్ పాక, వరికోల్ పల్లి) ద్వారా నిరంతర విద్యుత్ సౌకర్యం అందనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ మాట ఇస్తే, తప్పక అమలు చేస్తుందని తెలిపారు.